[6]

# న్యాయానికి విలువ

ఎక్కదల్చుకున్న బస్సు వెళ్ళిపోయిందప్పుడే! అదే ఆఖరిబస్సు. వెళ్ళదల్చుకున్నస్థలానికిక వెళ్ళడం యెలా?...

అంతా అంధకారం; అయోమయం!

అవసరానికి బస్సులేదు. వెళ్ళకపోతే గత్యంతరంలేదు!

వేలమీాద వ్యాపారం!!

ఆలస్యం అమృతం విషం! శుభస్య శీఘ్రమ్!

గమ్యం చేరడమెలా?—దగ్గరా దావూ కాదు. పది మైళ్ళదూరం. ప్రమాదకరమైన దారి. దిక్కూ మొక్కూ లేని ప్రయాణం! ఒంటరిగాడు, తోడెవరూలేరు, అసలే పిరికి గుండె!—

డబ్బుకోసం, దానిసంరక్షణార్థం బ్రతికే జీవి!

ప్రయాణం మానేస్తే?

పదివేలు నష్టం!!

ఎలాగైనా వెళ్ళాలి!...సైకిలు మీాదెళితేనో?...

అమ్మబాబోయ్! పదిహేనువేల రూపాయిలతో, ఒంటరిగా...ఆ దిక్కుమాలినదారిలో ప్రయాణం బుద్ధి తక్కువపనికాదని ఎవడనగలడు?—అయినా పిరికిగుండె, ఆగిపోవచ్చు...

జట్కాలో అయితేనో...? ...ఒకమనిషికి మరో మనిషి సాయం! అదే ఓధైర్యం!

...ఆ రాత్రివేళ అంతదూరం బండికట్టేవాడెవడు?—అయినా అడిగి చూసేడు!

డబ్బుకక్కుర్తి లేనివాళ్ళు సుఖంమీద ఆశగలవాళ్లూ, సోమరిపోతులు, ఆ రాత్రివేళ కట్టలేమన్నారు.

కానీ...

వాడున్నాడు చూసేరూ? తిరగలి గంట్లులా ముఖం నిండా స్ఫోటకం మచ్చలూ వాడూను...కష్టాలబరువును మోయలేక మోస్తున్న బండికి, చావలేక బ్రతుకుతున్న గుర్రాన్నికట్టి, బేరంలేని ఆరోజున, అదేమంచి బేరమనే ఆశతో, "పదిరూపాయలిస్తారా?" అని పీక్కుపోయిన కళ్ళను చిట్లించి అడిగేడు అసహ్యంగా.

"పీడాశ మండిపోనూ! అదునుచూసి అడిగేడు!" అని స్వగతంలో అనుకోని, "సగమిస్తా. కదతావా?" అని అడిగేడు.

"మైలుకు రూపాయి మామూళ్మేగా. అంతకంటె యెక్కువేమీలేదు. ఎక్క" మన్నాడు జట్కావాడు.

ఆఖరి కెలాగై తేనేం, ఏడుస్తూ యేడురూపాయిలివ్వడానికి ఒప్పుకోని ఎక్కాడు జట్కా.

*    *    *

ఔనుగానీ వీడు...ఈ స్ఫోటకం మచ్చలవాడు ఎలాంటివాడో యేమిటో?

వీడికళ్ళు దొంగకళ్ళు! కొంపదీసి వీడికి పోయేకాలపు బుద్ధి యేమయినా పుట్టదుకదా! మధ్యదారిలో బండిఆపి...

అమ్మ బాబోయ్!- ఇంకేమైనా వుందా! ఒకటా రెండా? పదిహేను వేల రూపాయిలు!

జట్కా వాళ్ళను నమ్మకూడదు. సాధారణంగా వీళ్ళు త్రాగుబోతులు, దొంగలు, ముష్కరులు, దయాదాక్షిణ్యాలులేనివాళ్లు, ఎంతకైనా తెగించగలరు.

కొల్లలుగా అనుమానాలు, దొంతరలుగా ఒకదాని వెనుక నొకటి, మెలివేసుకొని పెనవేసుకొని పేనుకుపోతు న్నాయి!

బరువుగా, భారంగా, నడకలాంటి పరుగు పరుగెడు తోంది గుఱ్ఱం దారి కిరుప్రక్కలా దెయ్యాల్లాంటి చెట్లూ; చెట్లపై గుడ్లగూబల పరిహాసం! అన్నీ అపశకునాలే! అంతా అశుభం!

—సరిఅయిన సమయానికే జ్ఞాపకమొచ్చాడతను. 'అతన'ంటే ఎవరో కాదు. అతనే భగవంతుడు. "వాడొట్టి లంచగొండి. లంచాని కాశపడి రక్షిస్తూవుంటాడు." ఇదీ అతని నమ్మకం. "సురక్షితంగా గమ్యానికి చేరిస్తే ముడుపు చెల్లించుకుంటానని ఆశపెట్టేడు.

భక్తుల్ని పరీక్షించడం భగవంతుని లీలల్లో ఒకటి!

కారు మేఘాలు కమ్ముకున్నాయి. కుంభవృష్టి కురిసే లాగుంది.

ఉరుములతో మెరుపులతో ఉల్లములో గాలివాన.

* * *

ఆ అర్ధరాత్రి అంధకారంలో గమ్యం చేరకముందే ఆగిపోయింది బండి. ఆచక్రం మరి తిరగలేక విరిగిపోయింది.

ముందున్న జట్కావాలా అదృష్టవంతుడు, తప్పించు కున్నాడు ప్రమాదంలోంచి. కాని బండిమధ్యలో పదిలంగా మూటపట్టుకొని కూర్చున్న ఆ ఆసామీకి తలబొడిపి కట్టింది. పట్టుతప్పి మూటత్రుళ్ళి ప్రక్కనున్న గోతిలోని నీళ్ళలో పడిపోయింది. "దెబ్బమాట దేవుడెరుగు." "డబ్బుమూట యేమైంద"ని గావుకేక పెట్టేడు.

...గోతిలోని నీళ్ళలో నానుతున్న పెన్నిధిని పైకితీసి "అయితే యిది డబ్బన్నమూట." ఆశ్చర్యంతో అన్నాడు జట్కావాలా.

వాడి చేతిలోవున్న తన ప్రాణాలనుచూసి తడ బడుతూ, వణికిపోతూ "పుణ్యాత్ముడవు నువ్వు. ఏదీ ఏదీ నామూట నాకిచ్చెయ్." అన్నాడు ఒళ్లుదులుపుకుని లేచి.

"బరువుగా వున్నాది బాబూ యిది. ఎంతున్నా దిందులో?" అని అడిగేడు వాడు.

"ఎంతయితేనేంలే! అది నీకనవసరం. నామూట నానికిచ్చెయ్."

"అర్ధరాత్రి! ఎవరూలేరు. ఏఁవిటీదమాయింపు? ఇది నాదంటె కాదనే గుండెధైర్యం తమకుందా?"

"అమ్మబాబోయ్! కుళ్ళువెధవ-దొంగవెధవ- కాజె య్యాలని చూస్తున్నాడు." ఏంచెయ్యాలో తెలియలేదు. అగమ్యం, అంధకారం. అనుమానపుగుండె చురుకుగా పని చేస్తున్నది.

ప్రక్కజేబులో తాళాల గుత్తికున్న చిన్నచాకును ఎందుకైనా మంచిదని పైకితీశాడు రహస్యంగా. అదంతా

చావు ధైర్యం. "బాబూ! భయపడకు! కిరాయికాక మరో పదిరూపాయలిస్తే బండి బాగు చేయించుకుంటా. మీ మేలు మరిచిపోను. దౌర్జన్యంగా ధనం ఆర్జించడం నాకు చేతకాదు" అన్నాడు జట్కావాలా.

"అలాగే అలాగే, ముందామాట యిటుతే!" అన్నాడు.

తన ప్రాణప్రదమైన ఆ మాట నందుకొని "ఇప్పుడెలా వెళ్ళడం?" అంటూండగానే హోరున వర్షం వచ్చేసింది.

విరిగిన ఆ జట్కాగూడులో, ఒకరిప్రక్క మరొకరు కాళ్ళు ముడుచుకొని చలికి వణికిపోతూ కూర్చున్నారు.

ఆ కంపు మనిషి పక్కని కూర్చోడం తనకి నామర్దా అనిపించింది. కాని యేం చెయ్యడం? అంతా కర్మ!

తనమాట తనకిచ్చినందుకా వెధవకి పదిరూపాయలు కావాలిట! వీడు పడ్డ పాటేముందిగనక !?

తిరిగి తన చేతిలో పడింది తన మాట! చేతిలో చాకుంది! అవసరమైతే ఒక మనిషిని దాంతో చంపడం కష్టం కాదు.

వెధవ జట్కా వీడూను. బక్కచిక్కిన గుర్రాన్ని శిధిలావస్థలోనున్న బండికి కట్టి, దిక్కూ మొక్కూ లేని స్థలంలో వదిలేసేడు. అవతల తన పని పాడయింది. బోలెడు నష్టం. వీడు చేసిన యీ మహోపకారానికి అదనంగా పది రూపాయిలు ఎందుకివ్వాలి?

ప్రక్కనే కునుకుపాట్లు పడుతున్న వాడి డొక్కలో

ఒక్కపోటు పొడిస్తే పీడ విరగడైపోతుంది. కాని హఠాత్తా సేరం తనమీద పడితే? ఆత్మసంరక్షణార్థం అటువంటి పని!... దానికేం! కానీ ఆ శేషరాత్రి ఒంటరిగా ఓ శవం ప్రక్క ఎలాగుండడం?... అందుకే వాడు కోరినడబ్బు "ఇస్తా ఇస్తా" అంటూనే తెల్లవారేవరకూ గడిపివేయాలి. తెల్లారితే మనుష్యసంచారం ఆరంభమయేక - ఇక అప్పుడు చూపిస్తాడు తన తడాఖా! అదే మంచి ఆలోచన!

* * *

అల్లంత దూరంలో మనుష్యుల గుసగుసలు వినిపించేయి. జట్కావాలా వీపుమీద గోకేడు. "ఎవరో మనుష్యులొస్తున్నారు. వర్షం తగ్గింది. వాళ్ళతో నడిచి పోదామా?" అన్నాడు.

ఆత్రుతతో ఒక్క గంతు వేసి, ఆ ఆసామిని ఒక్క త్రోపు త్రోసి, అదృశ్యమయేడు జట్కావాలా.

వాడెందుకలా పారిపోయాడో అర్థంకాక గాభరా పడ్డాడతను.

మరుక్షణంలోనే జట్కాను చుట్టుముట్టేరు. భూతాల్లాంటి మనుష్యులు.

గజగజలాడిపోయేడు!

నలుగురు కింకరులు రెండుచేతులూ పట్టుకొని బయటకు బురదలోకి ఆ బరువైన దేహాన్ని లాగేసేరు.

ఒకడు టార్చిలైటు అతనిముఖంమీదకి వేసి -"నోరెత్తితే మాట దక్కద"ని బెదిరిస్తూ కత్తి చూపించేడు. మరొకడు జేబులు తడిమేడు. పర్సుని హస్తగతం చేసుకొని వికా

రంగా నవ్వేడు. మరొకడు జట్కా లోపలికెళ్ళి చూసేడు. పని పూర్తయిపోయిన మరుక్షణంలో వాళ్ళు అదృశ్యమై పోయారు.

పోతే పోయింది వెధవడబ్బు; ప్రాణాలతో వదిలి పెట్టేరు వాళ్ళు... అంతే చాలని సంతోషించే డతను. ప్రతి కుంటే అంతేచాలు; అదే పదివే లనుకున్నా డతను.

ప్రాణాలకి ముప్పురాదనే ధైర్యం వున్నంత కాలం, ధనంపోతే ప్రాణం పోయినట్టు బాధపడతారే మనుష్యులు. ప్రాణాలకి ముప్పొచ్చిన సమయంలో ఆ ధనం పోయినా "ప్రాణాలు దక్కేయి. అంతేచాలు." అని తృప్తిపడతారే మనుష్యులు.

ఆ రకమైన సంతృప్తే పడ్డాడతను !...

ఒళ్లుదులుపుకొని లేచేడు!

* * *

ఇంతకీ ఈ జట్కావాలా యేడీ ?

పిరికివెధవ, జెల్లకొడితే దమ్మిడీలేదు. వీడికెందుకో యింత భయం? ఆ గాభరాలో ప్రక్కనున్న తనవంటి పెద్దమనిషిని ఒక్కత్రోపు త్రోసి మరీ పారిపోయాడు. ఒత్తి పిరికివెధవ!

ఇంతకీ వీడో శనిగాడు. ఈ వెధవ జట్కా కట్టక పోయినా బాగుండిపోయేది. అయినా రాత్రివేళ అంత

డబ్బుతో ఈ దరిద్రపుగొట్టు జట్కాలో, ఈ దిక్కుమాలిన దారిన ప్రయాణం చెయ్యడం తనదే తప్పనుకున్నాడు.

వర్షం వెలిసింది! వేగుచుక్క అగుపించింది.

ఒక్క గెంతువేసి సకిలించింది గుర్రం.

మళ్ళీ ఏదో చప్పుడు అడుగుల చప్పుడు!

మనిషే!

అసలే చలి. ఆ చలికితోడు భయం. "ఇంకా ఏమే ముందని? అంతా అయిపోయింది ... దొంగవెధవ మోసపోయిపోతాడు!"

కానీ వాడు......

అంటే ఆ వచ్చినవాడు జట్కావాలా!

వాడిని చూడగానే ప్రారంభించేడు తిట్టడానికి. "శనిగాడివి. దరిద్రగొట్టు వెధవ్వి. నీ జట్కా, నువ్వూ నా సర్వస్వం హరించి పోవడానికి కారకులు. కొన్ని వేలు విలువ చేసే నా ప్రాణంకంటే, దమ్మిడీ విలువచెయ్యని నీ ప్రాణం గొప్పదేమిటి? పిరికివందా!... ప్రమాదంలోవున్న నన్ను ఒంటరిగా విడిచిపెట్టి, ప్రాణాలమీద తీపితో ఎక్కడికోయ్ పారిపోయావ్?"

వాడు రోషంతో గుడ్లెర్రజేసి... "నా ప్రాణంకోసం కాదు పారిపోవడం! రానున్న అపాయాన్ని అనుభవంవల్ల గుర్తించి ఈ మాటపోతే మీ ప్రాణం పోతుందని, మాట పట్టుకొని హడావిడిగా ఉడాయించేను. తెలిసిందా యివ్వ

డైనా? ఇదిగో మీ ప్రాణం!" అంటూ అతనిముఖం మీదికి గిరవాటు వేశాడా మూటని!

అంతులేని ఆశ్చర్యంతో, అవధులు దాటని ఆనందంతో, మూటనందుకొని కళ్ళనద్దుకొని... "అయితే వర్సులోని యిరవైరూపాయల్ని మాత్రం దొంగవెధవలు కాజేసేరన్నమాట! హే భగవాన్!... ఇదంతా నీ కృప. నీ ముడుపు చెల్లిస్తాను!" అన్నాడు.

"బాబూ! నా కోర్కె చెల్లించండి. బండి బాగు చేయించుకుంటాను." అన్నాడు జట్కావాలా.

"బోలెడు నష్టమొచ్చిందని నే నేడుస్తూవుంటే మధ్య నీ గొడవ వేమిటోయ్?... అలాగే చూద్దాంలే!... తెల్లారనీ!" అన్నాడు ఎలాగైతేనేం చివరకు తెగించి!

